ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

ఆదివారం 5-04-2026 పేజీలు : 16

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభలు:
- పాలకుర్తి శ్రీకాంత్

4 పేజీలో...

# ఆలయాల పరిసరాల్లో తిరుమల తరహా నిబంధనలు

- సంప్రదాయాలకు అనుగుణంగా బాసర ఆలయ అభివృద్ధి పనులు
- జ్ఞాన సరస్వతి అభివృద్ధిపై సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

రాష్ట్రంలో ప్రముఖ ఆలయాల పరిసరాల్లో తిరుమల తరహాలో నిబంధనలు అమలు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాజకీయ పార్టీల సభలు, జెండాలు, ప్రదర్శనలు లేకుండా ఆధ్యాత్మికతకు పెద్దపీట వేయాలని సీఎం సూచించారు.

బాసర జ్ఞాన సరస్వతి దేవాలయ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. తొలుత బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ను అధికారులు పవర్పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించారు. ఆలయ అభివృద్ధి పనులకు రూ.225 కోట్ల వ్యయమవుతుందని అధికారులు తెలియజేశారు. మాస్టర్ప్లాన్ను పరిశీలించిన సీఎం పలు మార్పులు సూచించారు. సంప్రదాయాలు, శాస్త్రాలను పరిగణనలోకి తీసుకొని భక్తుల విశ్వాసాలకు పెద్దపీట వేస్తూ బాసర ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని సీఎం సూచించారు. భవిష్యత్ అవసరాలు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని విశాలమైన రోడ్లు నిర్మించాలని సీఎం ఆదేశించారు.



ఆలయ ప్రాంగణం భవిష్యత్లో భారీ వృక్షాలతో అలరారేలా అవసరమైన మొక్కలు నాటాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

ఆలయం సమీపంలో హెల్త్ సెంటర్ నిర్మించాలని... పుష్కరాలు, ఇతర ఉత్సవాల రోజుల్లో అక్కడ తగిన సంఖ్యలో వైద్యులు, వైద్య సిబ్బంది ఉండి భక్తులకు సేవలు అందించేందుకు అనువుగా దానిని నిర్మించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎంతటి ప్రముఖుల వాహనాలైనా ఆలయ

10 పేజీలో...

## రాజాపూర్ గ్రామపంచాయితీ కార్యదర్శి పై చర్యలేవి?

-బాధితుల ఆవేదన...

ఉన్నతాధికారులకు నివేదించాం ఎంపీడీవో వివరణ...

8 పేజీలో...

# రైల్వేలైన్ భూసేకరణపై కలెక్టరేట్‌లో సమావేశం

- ఎకరానికి రూ.19 లక్షలు,గజానికి రూ.6300 ఇస్తామన్న అధికారులు
- 10 శాతం అయినా పెంచాలని ప్రాధేయపడ్డ నిర్వాసితులు
- జేసీ,ఎస్డీఎల్ సీ తో ఫోన్ లో మాట్లాడిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్
- మరో సమావేశంలో రేటు ఫైనల్ చేద్దామని అధికారులతో చెప్పిన ఎమ్మెల్యే

8 పేజీలో...

## ఈస్టర్ పండుగ సందర్భంగా 'రన్ ఫర్ జీసస్'
## శాంతి ర్యాలీ ప్రారంభం



8 పేజీలో...

## ఎల్ఓసి కాపీ ని అందజేసిన ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ ఏప్రిల్ 4 (విజన్ ఆంధ్ర) : జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మండలం శాంతినగర్ పట్టణానికి చెందిన శేఖర్ ఆపరేషన్ కొరకు 7,00,000/- రూపాయల ఎల్ఓసి కాఫీని అలంపూర్ శాసనసభ్యులు విజయుడు చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్ కిషోర్,అయిజ పట్టణ అధ్యక్షుడు మాస్టర్ సి మధు కుమార్ (న్యాయవాది) తదితరులు ఉన్నారు.



# అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న యువ నాయకులు..

- సర్పంచ్ పూణెం వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ అచ్చా నవీన్..
- కోటి 20 లక్షల సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం...
- తాగునీటి సమస్యపై ఉక్కుపాదం వేసిన యువనాయకులు..
- శరవేగంగా కొనసాగుతున్న మిషన్ భగీరథ పనులు
- అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్న తోగ్గూడెం పంచాయతీ...

13 పేజీలో...

# యువకుడికి పాము కాటు.. ఆస్పత్రికి తరలింపు..

విజన్ ఆంధ్ర (శంకరపట్నం ఏప్రిల్ 4) యువకుడికి ప్రమాదవశాత్తు పాము కాటు వేయడంతో 108 వాహనంలో ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు 108 సిబ్బంది శని వారం తెలిపారు. 108 వాహన సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం. కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం అర్కండ్ల గ్రామానికి చెందిన నేదురు రాకేష్ అనే వ్యక్తి కన్నాపూర్ గ్రామానికి చెందిన తిప్పిరెడ్డి రాజిరెడ్డి అనే వ్యక్తి వద్ద పాలేరు పని కుదుర్చుకొని, రాకేష్ తమ కుటుంబాన్ని పోషించుకున్నారని, పాలేరు పనిలో భాగంగా పశువులకు మేత వేసేందుకు రాకేష్ గడ్డి కుప్ప దగ్గరకు వెళ్లి గడ్డి తీస్తుండగా ప్రమాదవశాత్తు అందులో నుండి పాము రాకేష్ ను రెండు చోట్ల కాటు వేసిందని, అది గమనించిన గ్రామస్తులు, 108 వాహన వైద్య సేవలకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకొని, ఈఎంటి గూడూరు సతీష్ రెడ్డి, పైలెట్ గోపికృష్ణ చేరుకొని, ప్రథమ చికిత్సను అందించి మెరుగైన వైద్యం కోసం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# బాలికల ఆరోగ్య పరిరక్షణకు ముందడుగు

**- సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం**

**-అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ**

**- హెచ్ పి వి టీకాపై ప్రజలకు చైతన్యం అవసరమని పిలుపు**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4 (విజన్ ఆంధ్ర): బాలికల ఆరోగ్య రక్షణను లక్ష్యంగా పెట్టుకుని తెలంగాణ రాష్ట్ర అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వైకల్ (గర్భాశయ) క్యాన్సర్ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రూపొందించిన అవగాహన పోస్టర్‌ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 9 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు హెచ్ వి పి టీకా తీసుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్‌ను నివారించవచ్చని పేర్కొన్నారు. బాలికల ఆరోగ్యం కాపాడటం ద్వారా దేశ భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని ఆయన అన్నారు. సమాజానికి మేలు చేసే ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ, ఈ అవగాహన కార్యక్రమానికి ప్రేరణగా నిలిచిన సినీ నటుడు అల్లు అర్జున్‌ను, అలాగే ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాన్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ వేణు గౌడ్, జనరల్ సెక్రటరీ దివాకర్, అడ్డు సుధాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు. సందేశం: ప్రతి కుటుంబానికి ఈ అవగాహన చేరాలి -- బాలికల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు.

# ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ పనులు ప్రారంభం



బెల్లంపల్లి ఏప్రిల్ 4 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి పట్టణంలోని టేకులబస్తి 15వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి సంబంధించిన స్లాబ్ పనులను శనివారం కౌన్సిలర్ చింతల వసంత కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వసంత మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంత ఇల్లు కల సాకారం అవుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తోందన్నారు. లబ్ధిదారురాలు ఎండీ సల్మాబేగం, ఖలీం కుటుంబ సభ్యులతో కలిసి ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కన్నూరి వెంకటేష్, కాశీపాక రాజరత్నం, ఎస్‌కే గౌస్, కన్నూరి రాజలింగు పాల్గొన్నారు.

# లక్ష్మణపురం రిజర్వాయర్లు పూర్తి చేసి రైతులకు నీరు అందించాలి

**-సిపిఎం డిమాండ్**





మర్రిగూడ, ఏప్రిల్ 04 విజన్ ఆంధ్ర శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ద్వారా డిండి ఎత్తిపోతల పథకం కింద నిర్మిస్తున్న శివన్నగూడెం, లక్ష్మణపురం రిజర్వాయర్లను వెంటనే పూర్తి చేసి కాలువల ద్వారా రైతాంగానికి సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించాలంటూ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మర్రిగూడలో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ---రిజర్వాయర్ల నిర్మాణం ప్రారంభించినప్పటికీ, వాటికి నీరు చేరేందుకు అవసరమైన కాలువలు, నీటి కేటాయింపులు, డీపీఆర్ ఆమోదంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. దీంతో రైతులకు నీటి సరఫరా విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. మునుగోడు ప్రాంతంలో ఫ్లోరైడ్ సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం దానిపై సరైన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య కారణంగా అనేక మంది ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలపై మాట్లాడుతూ---ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేసి ప్రతి గింజను కొనుగోలు చేయాలని, హామీ ఇచ్చిన బోనస్‌ను తక్షణమే చెల్లించాలని కోరారు. ఉపాధి హామీ పనుల్లో కనీస వేతనాలు అమలు కావడం లేదని, ఎండల్లో పని చేస్తున్న కూలీలకు అదనపు బోనస్ ఇవ్వాలని సూచించారు.

ఏప్రిల్, మే నెలల్లో గ్రామ గ్రామాన ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో పర్యటనలు చేపట్టి, రోడ్లు మరియు మౌలిక సదుపాయాల కోసం పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.

మునుగోడు ఎమ్మెల్యే ఎన్నికల హామీలకే పరిమితమై, అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ప్రజలతో కలిసి ప్రభుత్వంపై ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి, మండల నాయకులు నీలకంఠం రాములు, దామెర లక్ష్మి, పగిళ్ల రామచంద్రం, గడగోటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ కైవసం

**- చైర్మన్‌గా గోడిసెల సంధ్యారాణి,**

**-వైస్ చైర్మన్‌గా మిట్టపల్లి సరిత**



మందమర్రి, ఏప్రిల్ 04 (విజన్ ఆంధ్ర)మండల కేంద్రం క్యాతనపల్లి మున్సిపాలిటీలో గత 50 రోజులుగా కొనసాగుతున్న రాజకీయ ఉత్కంఠకు తెరపడింది. ఎట్టకేలకు ప్రజా తీర్పే గెలిచింది. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ శనివారం ప్రశాంతంగా ముగిసింది.?సుదీర్ఘ నిరీక్షణ అనంతరం జరిగిన ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తన పట్టును నిరూపించుకుంటూ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది.మున్సిపల్ చైర్మన్‌గా గోడిసెల సంధ్యారాణి,?వైస్ చైర్మన్‌గా మిట్టపల్లి సరిత సిపిఐ బాధ్యతలు చేపట్టనున్నారు. దాదాపు 50 రోజుల పాటు సాగిన న్యాయపరమైన, రాజకీయ అనిశ్చితికి నేటితో ముగింపు పలికినట్లయింది. ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రకారమే పాలకవర్గం ఏర్పడటం వల్ల స్థానిక నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ధర్మమే గెలిచిందని ,ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా క్యాతనపల్లి అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.?శనివారం జరిగిన ఎన్నికతో మున్సిపాలిటీలో పాలన గాడిన పడనుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నీరు రావడం లేదు... కంప్లైంట్ మాత్రం క్లోజ్!

**క్షేత్రస్థాయిలో పరిశీలన లేకుండానే ఫిర్యాదుల మూసివేత**

**ఆరు సార్లు ఫిర్యాదు చేసినా స్పందించని అధికారులు**

**ట్యాంకర్లపై ఆధారపడుతున్న బాధితులు**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4 (విజన్ ఆంధ్ర): ప్రజలు నీటి సమస్యలతో నిత్యం ఇబ్బందులు పడుతుంటే, సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు చింతల్ ప్రాంతంలో వెల్లువెత్తుతున్నాయి. క్షేత్రస్థాయిలో సమస్యను పరిశీలించకుండానే పౌరుల ఫిర్యాదులను 'పరిష్కరించాం' అంటూ మూసివేస్తున్న వైనం స్థానికులను ఆగ్రహానికి గురిచేస్తోంది. చింతల్ న్యూ వివేకానంద నగర్, రోడ్ నెం.1కు చెందిన శ్రవణ్ కుమార్ అనే పౌరుడు ఈ విషయంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ జలమండలి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. గత కొన్ని నెలలుగా వారి ఇంటికి వచ్చే నీరు చాలా తక్కువ ఒత్తిడితో ఉండటంతో రోజువారీ అవసరాలు నెరవేర్చుకోవడం కష్టంగా మారిందని తెలిపారు. పరిస్థితి దారుణంగా ఉండటంతో ప్రైవేట్ నీటి ట్యాంకర్లను కొనుగోలు చేయాల్సి వస్తోందని వాపోయారు.

పలుమార్లు ఫిర్యాదులు... ఫలితం శూన్యం

లో-ప్రెషర్ సమస్యపై బాధితుడు గతేడాది సెప్టెంబర్ 19 నుంచి ఇప్పటివరకు పలుమార్లు ఫిర్యాదులు చేశారు. అక్టోబర్ నెలలోనే మూడు సార్లు, అనంతరం ఈ ఏడాది మార్చి 18న మరోసారి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు నమోదు చేసినప్పటికీ, ఎటువంటి పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. కనీసం ఒక్కసారైనా అధికారులు ప్రత్యక్షంగా వచ్చి సమస్యను పరిశీలించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ఈ ఫిర్యాదులన్నింటినీ సంబంధిత అధికారులు 'సాల్వ్'గా సిస్టమ్‌లో నమోదు చేసి మూసివేయడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. సమస్యను పరిష్కరించకుండానే పరిష్కరించినట్లు నమోదు చేయడం ద్వారా ఉన్నతాధికారులను తప్పుదారి పట్టిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత్యంతరం లేక బాధితుడు ఏప్రిల్ 4న మరోసారి (ఫిర్యాదు సంఖ్య: 7050) ఫిర్యాదు చేయాల్సి వచ్చినట్లు తెలిపారు. సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగినంత ఒత్తిడితో నీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఎండాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఇలాంటి నిర్లక్ష్యం కొనసాగితే ప్రజల పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం తాజా ఫిర్యాదుపైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతారో లేదో వేచి చూడాల్సి ఉంది.

# కొంపల్లిలో అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ గుట్టు రట్టు

## సివిల్ సప్లై అధికారుల సోదాల్లో సిలిండర్లు, పరికరాలు స్వాధీనం, షాప్ యజమాని అరెస్ట్, కేసు నమోదు చేసి దర్యాప్తు

కొంపల్లి, ఏప్రిల్ 4 (విజన్ ఆంధ్ర): పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొంపల్లిలో గల అరుణా కిరాణా స్టోర్‌లో అక్రమంగా గ్యాస్ నిల్వలు చేసి చిన్న సిలిండర్లలో రీఫిల్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న సమాచారంపై సివిల్ సప్లై శాఖ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. మేడ్చల్ సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ బి. శ్రీపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సోదాల్లో భారీగా గ్యాస్ సిలిండర్లు మరియు రీఫిల్లింగ్ పరికరాలు బయటపడ్డాయి. అధికారులు స్వాధీనం చేసుకున్న వాటిలో 14 కిలోల గృహ వినియోగ హెచ్‌పీ గ్యాస్ సిలిండర్లు 6, భారత్ గ్యాస్ 5 కిలోల సిలిండర్లు 4, హెచ్‌పీ గ్యాస్ 5 కిలోల సిలిండర్లు 22, ఇండియన్ గ్యాస్ 5 కిలోల సిలిండర్లు 2 ఉన్నాయి. అదేవిధంగా గ్యాస్ రీఫిల్లింగ్‌కు ఉపయోగిస్తున్న పరికరాలను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న అరుణా కిరాణా స్టోర్ యజమాని ఓంకార్‌ను అదుపులోకి తీసుకుని పేట్ బషీరాబాద్ పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. స్థానికంగా ఇటువంటి అక్రమ గ్యాస్ వ్యాపారాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# పేద విద్యార్థులకు తీవ్ర నష్టం: ఏఐఎఫ్‌డిఏస్

## హైకోర్టు తీర్పు పునఃసమీక్షించాలని కోరారు

బెల్లంపల్లి ఏప్రిల్ 4 విజన్ ఆంధ్ర : ఫీజు బకాయిలపై హైకోర్టు ఇచ్చిన తీర్పు వల్ల పేద విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఏఐఎఫ్‌డిఏస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు.

విద్యార్థుల నుంచే ముందుగా ఫీజులు వసూలు చేయాలని సూచించడం అన్యాయమని అన్నారు.

ప్రభుత్వ హామీలతోనే ప్రైవేటు కళాశాలల్లో చేరిన పేద విద్యార్థులపై అదనపు భారం మోపడం సరైంది కాదన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు ఈ తీర్పు వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు.

కాబట్టి ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేసి సమస్యను పరిష్కరించాలని, హైకోర్టు తీర్పును పునఃసమీక్షించాలని వారు కోరారు

# ఆర్ఆర్ఆర్ పరిహారం చెల్లింపులపై అడిషనల్ కలెక్టర్ పాండు పరిశీలన

## ‌లి చౌటకూర్ మండల తాసిల్దార్ కార్యాలయం సందర్శన

చౌటకూర్ ఏప్రిల్ 04( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ పాండు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్ఆర్ఆర్ పరిధిలో భూ సేకరణకు సంబంధించిన పరిహారం చెల్లింపుల కోసం జరుగుతున్న నవీకరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. సంగారెడ్డి ప్రాజెక్ట్ ఆర్ఆర్ఆర్ పాల్గొన్న అధికారులు అధికారులు చేపడుతున్న పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిహారం చెల్లింపులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నామాల కిష్టయ్య సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ కాలనీల్లో అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే వివేకానంద్ పర్యటన

## ప్రజల సమస్యలపై ప్రత్యక్షంగా స్పందన, మౌలిక వసతుల మెరుగుదలకు అధికారులకు ఆదేశాలు

నిజాంపేట్, ఏప్రిల్ 4 (విజన్ ఆంధ్ర): జీహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని కాలనీల అభివృద్ధి పనులను సమీక్షించేందుకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మధురానగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులతో నేరుగా మట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కాలనీల్లో రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు, పారిశుద్ధ్యం, దోమల నివారణ చర్యలు, వీధి దీపాల నిర్వహణ, మంజీరా నీటి ఒత్తిడి సమస్యలు, స్మశాన వాటికల అభివృద్ధి, సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ల నిర్వహణ, కూరగాయలు మరియు మాంస మార్కెట్ల ఏర్పాటు, చెరువుల సుందరీకరణ వంటి అంశాలపై స్థానికులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులతో పాటు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత 12 ఏళ్లలో కోట్లాది రూపాయలతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసామని, రాబోయే రోజుల్లో మరింత పురోగతి సాధిస్తామని పేర్కొన్నారు. నిజాంపేట్ ప్రాంతం గ్రామ పంచాయతీ నుంచి కార్పొరేషన్‌గా, అనంతరం జిహెచ్ఎంసిలో విలీనం కావడం ద్వారా వేగంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ దృష్ట్యా అవసరమైన మౌలిక వసతులను మరింత బలోపేతం చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఉప కమిషనర్ సాబేర్ అలీ, ఇంజనీరింగ్ ఏఈ ప్రవీణ్ కుమార్, ఎస్‌డబ్ల్యుఎం అధికారి శరన్ తేజతో పాటు వివిధ విభాగాల అధికారులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెన్ పహాడ్ 'ప్రెసిడెంట్' పంచాయితీ సీటు ఒక్కటి.. సెగలు పుట్టిస్తున్న పోటీ!

పెన్ పహాడ్, ఏప్రిల్ 4( విజన్ ఆంధ్ర ) సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలంలో ప్రస్తుతం ఎక్కడ చూసినా ఒకటే చర్చ.. "మన సర్పంచ్ ఫోరం ప్రెసిడెంట్ ఎవరు?". సాధారణంగా ఎన్నికలు అంటేనే సందడి ఉంటుంది, కానీ ఇక్కడ అధ్యక్షుని ఎంపిక విషయంలో నెలకొన్న జాప్యం అటు రాజకీయ వర్గాల్లో, ఇటు సామాన్య ప్రజల్లో విపరీతమైన ఉత్కంఠను రేపుతోంది. మండలంలోని మొత్తం 29 గ్రామ పంచాయతీలకు గానూ జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని తన ఆధిపత్యాన్ని చాటుకుంది. మెజారిటీ సర్పంచులు కాంగ్రెస్ మద్దతుదారులే కావడంతో, అధ్యక్ష పదవి కూడా ఆ పార్టీ నేతకే దక్కడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**అధ్యక్ష పీఠం కోసం 'మహా' ముదురుతున్న పోటీ:**

"నేనంటే నేను.. నాకంటే తోపు ఎవరు?" అంటూ ఆశావహులు క్యూ కడుతున్నారు. పరిస్థితి ఎలా ఉందంటే, టీ కొట్టు దగ్గర ఇద్దరు సర్పంచులు కలిసినా.. అక్కడ ముచ్చట కాస్తా 'అధ్యక్ష పదవి' దగ్గరే ఆగుతోంది. ఎవరికి వారు తమదైన శైలిలో లాబీయింగ్ మొదలుపెట్టేశారు.

**ఆలస్యానికి అసలు కారణం:**

ఎందుకు ఇంకా అధ్యక్షుని ఎన్నుకోలేదన్న ప్రశ్నకు ప్రధానంగా ఏకాభిప్రాయం కుదరకపోవడమే కారణమని తెలుస్తోంది. పోటీలో ఉన్న అభ్యర్థులందరూ సమాన బలమున్న వారు కావడంతో, ఒకరి పేరు ఖరారు చేస్తే మరొకరు అలిగే అవకాశం ఉండటమే ప్రధాన అడ్డంకిగా మారింది.

**రాజకీయ వ్యూహాలు:**

కాంగ్రెస్ లోని ఉద్దండులైన నేతలు అధ్యక్ష పీఠం కోసం పోటీ పడుతున్నారు. జిల్లా స్థాయి నేతల ఆశీస్సుల కోసం సర్పంచులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఒకరకంగా చెప్పాలంటే ఇది 'బిగ్ బాస్' హౌస్ కంటే ఆసక్తికరంగా మారిపోయింది.

**గెలుపు గుర్రం ఎవరు?**

ప్రస్తుతానికి పెన్ పహాడ్ మండల రాజకీయాలు క్లైమాక్స్ కు చేరిన థ్రిల్లర్ సినిమాను తలపిస్తున్నాయి. అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో, చివరి నిమిషంలో ఎవరైనా ఊహించని వ్యక్తి తెరపైకి వచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు. కుర్చీ మాత్రం "నన్ను ఎక్కే ఆ మొనగాడు ఎవరో?" అన్నట్టు వెయిట్ చేస్తోంది. ఈ సస్పెన్స్‌కు తెరపడి, పెన్ పహాడ్ సర్పంచుల ఫోరం బాస్ ఎవరో తెలియాలంటే మరికొన్ని రోజులు నిరీక్షించక తప్పదు!

# చేవెళ్లలో కంటి సేవలకు విజన్ సెంటర్ ప్రారంభం



చేవెళ్ల,ఏప్రిల్ (విజన్ ఆంధ్ర): గ్రామీణ ప్రజల కంటి ఆరోగ్య పరిరక్షణకు విజన్ సెంటర్ ఉపయోగపడుతుందని మున్సిపల్ చైర్పర్సన్ సమత వెంకటరెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి అన్నారు. చేవెళ్ల పట్టణంలో ఏకలవ్య గ్రామీణ వికాస ఫౌండేషన్, సేవ ఫౌండేషన్ సహకారంతో పుష్పగిరి ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి సేవలందించేందుకు విజన్ సెంటర్‌ను గురువారం వారు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యల నివారణకు ఈ కేంద్రం దోహదపడుతుందని తెలిపారు. పుష్పగిరి ఐ ఫౌండేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ విశాల్ గోవింద్ హరి మాట్లాడుతూ... చెవెళ్ల ప్రాంత ప్రజల్లో కంటి వ్యాధులపై అవగాహన పెంపొందించడం లక్ష్యమన్నారు. కంటి సుక్లాలు (క్యాటరాక్ట్), మధుమేహంతో వచ్చే డయాబెటిక్ రెటినోపథీపై ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్‌ఈ శిబిరాల్లో గుర్తించిన రోగులకు హైదరాబాద్‌లోని పుష్పగిరి కంటి ఆసుపత్రిలో చికిత్స అందిస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన అర్హులకు కంటి సుక్లాల శస్త్రచికిత్స ఉచితంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఈ సేవలను వినియోగించుకొని కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, చంద్రయ్య, ఏకలవ్య ఫౌండేషన్ సెక్రటరీ రామచంద్రమూర్తి, డైరెక్టర్ గోపాలకృష్ణ బగ్రే, ఆర్ఎస్ఎస్ కంద సంఘచాలక్ కృష్ణారెడ్డి, విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు చేగురి భోజిరెడ్డి, ఎల్ఐసి ఏజెంట్ కిచ్చన్నగారి వెంకట్ రెడ్డి, రవికాంత్ రెడ్డి, సేవా ప్రతినిధులు ఆనంద్, రాజేష్, నాగరాజు, శ్రీధర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే " ప్రజా బాట "




స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 04, (విజన్ ఆంధ్ర) : ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా బాట కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఏఈ పి శంకర్ అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని ఛాగల్ శివారు కమ్మరిపేటలో నిర్వహించిన ప్రజాబాట కార్యక్రమంలో ఏఈ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలతో వారానికి మూడు రోజులు ప్రజాబాట కార్యక్రమం నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తున్నామని అన్నారు. వివిధ ప్రాంతాల్లో వదులుగా ఉన్న విద్యుత్ తీగలను గుర్తించి మధ్యస్థ స్థంబాలను నాటించి లైన్లను సరిచేస్తున్నామని తెలిపారు. వంగిపోయిన, పురాతన స్థంబాలు మార్చుట, విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తెలియజేయాలని వినియోగదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ ఎల్ రామాచారి, లైన్ మెన్ అనుమాండ్ల యుగేందర్, రైతులు ముప్పిడి నర్సయ్య, కుమార్, రాములు, శ్రీనివాస్, యాదగిరి, ఎల్లయ్య, కొమురెల్లి, రేకులపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# జీడిమెట్లలో డ్రగ్స్ రాకెట్‌పై ఎస్ఓటి మెరుపుదాడి

**-జీడిమెట్లలో డ్రగ్స్ రాకెట్‌పై ఎస్ఓటి మెరుపుదాడి -**
**రూ.63 లక్షల మెతాంఫెటమైన్ స్వాధీనం**
**- ఇద్దరు అరెస్ట్, ప్రధాన సరఫరాదారు పరారీలో -**
**వినియోగదారులపై గాలింపు ముమ్మరం**



జీడిమెట్ల, ఏప్రిల్ 3 (విజన్ ఆంధ్ర): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ మాఫియాపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేశ్ నగర్--కామన్ చింతల్ ప్రాంతాల్లో శుక్రవారం కుత్బుల్లాపూర్ ఎస్ఓటి బృందం, జీడిమెట్ల పోలీసులతో కలిసి సంయుక్తంగా మెరుపుదాడులు నిర్వహించి భారీగా మెతాంఫెటమైన్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ కోటిరెడ్డి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఆపరేషన్‌లో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఒకరు డ్రగ్ పెడ్లర్ కాగా, మరొకరు వినియోగదారుడిగా గుర్తించారు. నిందితుల వద్ద నుండి మొత్తం 316 గ్రాముల మెతాంఫెటమైన్ (అంచనా విలువ రూ.63,20,000), రెండు తూకం యంత్రాలు (రూ.8,000), ఒక మొబైల్ ఫోన్ (రూ.10,000) స్వాధీనం చేసుకున్నారు. మొత్తం స్వాధీనం చేసిన ఆస్తుల విలువ సుమారు రూ.63,38,000గా పోలీసులు తెలిపారు.

అరెస్ట్ చేసిన నిందితులు:

వేముల సాయి కుమార్ (జీడిమెట్ల) – స్థానికులకు డ్రగ్స్ సరఫరా చేస్తున్న పెడ్లర్, తిరుమల అర్విండ్ అలియాస్ మారి (జగద్గిరిగుట్ట) – వినియోగదారుడు ప్రాథమిక దర్యాప్తులో ఈ ఇద్దరూ డ్రగ్స్‌కు బానిసలుగా మారినట్లు వెల్లడైంది. ఈ కేసులో ప్రధాన సరఫరాదారుగా గుర్తించిన పూజిత్ (కుత్బుల్లాపూర్) ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అతడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. కేసుతో సంబంధం ఉన్న మరికొందరు వినియోగదారులను కూడా పోలీసులు గుర్తించగా, వారు కూడా పరారీలో ఉన్నట్లు సమాచారం. అరెస్ట్ చేసిన నిందితులను కోర్టులో హాజరు పరచగా, ఎన్ డి పి ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

పోలీసుల హెచ్చరిక: డ్రగ్స్‌కు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్ వ్యాపారం, వినియోగంపై ఎటువంటి రాజీ ఉండదని, కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ కోటిరెడ్డి స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో అదనపు డీసీపీ (ఎస్ఓటి) ఈశ్వర్ ప్రసాద్, అడిషనల్ డీసీపీ పురుషోత్తం రావు, మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఏసీపీ బాలగంగిరెడ్డి, మేడ్చల్ సీఐ సత్యనారాయణ, ఎస్ఓటి సీఐలు శ్యాంసుందర్, విశ్వప్రసాద్, ఎస్ఐలు నారాయణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాదచారులకే ఫుట్‌పాత్‌లు... జీడిమెట్లలో ఆక్రమణలపై కఠిన చర్యలు

**ట్రాఫిక్ పోలీసులు--గాజులరామారం సిఎంసి సంయుక్త ప్రత్యేక డ్రైవ్...**

**- తాత్కాలిక షాపులు, బోర్డులు తొలగింపు**




జీడిమెట్ల, ఏప్రిల్ 4 (విజన్ ఆంధ్ర):పాదచారుల భద్రత, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు, గాజులరామారం సర్కిల్ మున్సిపల్ అధికారులు సంయుక్తంగా ఫుట్‌పాత్ ఆక్రమణలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ చర్యలతో పాదచారులకు ఇబ్బందులు కలిగిస్తున్న అనేక అక్రమ నిర్మాణాలను తొలగించి ఫుట్‌పాత్‌లను మళ్లీ ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకువచ్చారు. శనివారం జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తులిప్ గ్రాండ్ హోటల్ నుండి సూరారం సాయి బాబా నగర్ వరకు ఈ డ్రైవ్ చేపట్టారు. ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన తాత్కాలిక దుకాణాలు, ప్రకటన బోర్డులు, ఇతర ఆక్రమణలు పాదచారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న నేపథ్యంలో అధికారులు కఠినంగా వ్యవహరించారు. గాజులరామారం సిఎంసి అధికారులతో సమన్వయం చేసుకుని నిర్వహించిన ఈ డ్రైవ్‌లో టౌన్ ప్లానింగ్ ఏసిపి సుమిత్ర, సిబ్బంది పాల్గొన్నారు. ట్రాఫిక్ పోలీసు సిబ్బంది సహకారంతో ఆక్రమణలను తొలగించి ఫుట్‌పాత్‌లను పూర్తిగా స్వచ్ఛంగా మార్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని పాదచారుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించడం చట్ట విరుద్ధమని, ఇలాంటి చర్యలు కొనసాగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన నడక మార్గాలు కల్పించడం లక్ష్యంగా ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

# హెల్త్ క్యాంపులతో ఆరోగ్య భద్రత సాధ్యం:

## కాసుల రాము గౌడ్

చేవెళ్ల,ఏప్రిల్ 04 (విజన్ ఆంధ్ర): హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్ సూచించారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ఆలూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా షుగర్, బీపీ, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. ఇలాంటి శిబిరాలు గ్రామీణ ప్రాంతాలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ముందస్తు జాగ్రత్తలతో అనారోగ్యాన్ని నివారించవచ్చన్నారు. ఈ శిబిరంలో సుమారు 30 మంది పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ ఇంచార్జ్ డాక్టర్ బాలకృష్ణ, ఆశా కార్యకర్తలు సైదమ్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభలు:**

**- పాలకుర్తి శ్రీకాంత్**



తుంగతుర్తి, ఏప్రిల్ 4( విజన్ ఆంధ్ర ) ప్రజల సమస్యలను నేరుగా గుర్తించి పరిష్కరించడానికే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక సభలు నిర్వహిస్తున్నట్లు సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ తెలిపారు. తుంగతుర్తి మండలం బాపన్ భాయ్ తండా గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను ఐదు దశల్లో అమలు చేయనున్నట్లు తెలిపారు. గ్రామ మరియు వార్డు స్థాయిలో నిర్వహించే సభల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా పరిష్కరించడం, ఎన్నికల హామీల అమలు, సంక్షేమ పథకాల అందుబాటు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించడం ఈ ప్రణాళిక ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత, గంజాయి మరియు డ్రగ్స్ నిర్మూలన, వడదెబ్బ ప్రభావం వంటి అంశాలపై సాంస్కృతిక కళాబృందం ద్వారా చైతన్యం తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీం లీడర్ పల్లెల లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము, గంట బిక్షపతి, గడ్డం ఉదయ్, మాగి శంకర్, పాక ఉపేందర్, మద్దిరాల మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, ములకలపల్లి మల్లమ్మ, సిరుపంగి రాధతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు

అలంపూర్ ఏప్రిల్ 4 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య జయంతిని ప్రజా సంఘాల ఐక్యవేదిక, అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో దండోరా ఆంజనేయులు అధ్యక్షుతన ఐజ మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ చౌక్ నందు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడు తొలి సమిధ, రగిలి స్ఫూర్తి దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది

ఈ కార్యక్రమానికి ఐజ మండలంలోని ప్రజాసంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అఖిలపక్ష కమిటీ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయుడు



ఆలంపూర్ ఏప్రిల్ 4 (విజన్ ఆంధ్ర) పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎం రిలీఫ్ ఫండ్) అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే విజయుడు పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఆలంపూర్, వడ్డేపల్లి, రాజోలి, ఇటిక్యాల, అయిజ, మానవపాడు, ఉండవల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రూ. 46,98,500/- (నలభై ఆరు లక్షల తొంభై ఎనిమిది వేల ఐదు వందల రూపాయలు). శనివారం కర్నూలు జిల్లా కేంద్రంలోని చల్లా కాంపౌండ్‌లో ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేసిందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆలంపూర్ నియోజకవర్గ పరిధిలోని బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బొమ్మ బొరుసు ఆడుతున్న స్థావరంపై దాడులు -రూ.93,200 స్వాధీనం...18 మందిపై కేసు నమోదు -సిఐ ప్రదీప్ కుమార్

అలంపూర్ ఏప్రిల్ 4 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం బీచుపల్లి గ్రామ శివారులో బొమ్మ బొరుసు (చిత్తుబత్తు) ఆడుతున్న స్థావరంపై అలంపూరు సిఐ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో ఇటిక్యాల ఎస్సై రవి, కోదండపురం ఎస్సై తరుణ్ కుమార్ రెడ్డి సిబ్బందితో కలిసి పక్క సమాచారంతో మెరుపు దాడులు చేశారు. ఇందులో 93,200 రూపాయలు నగదు, 8 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసి 18 మందిపై కేసు నమోదు చేశారు.



# కళ్ల ముందే ప్రభుత్వ భూముల కబ్జా... అధికారులు మౌనం ఎందుకు?

## జేసీబీలతో చదును్న కోట్ల విలువైన భూమి ప్రమాదంలో్న తక్షణ చర్యలకు ప్రజల డిమాండ్

నిజాంపేట్/బాచుపల్లి, ఏప్రిల్ 4 (విజన్ ఆంధ్ర): నిజాంపేట్, బాచుపల్లి ప్రాంతాల్లో ప్రభుత్వ భూములపై జరుగుతున్న అక్రమ ఆక్రమణలు తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. కోట్ల రూపాయల విలువైన భూములు కళ్ల ముందే కబ్జా అవుతున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం పై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిజాంపేట్ పరిధిలోని సర్వే నంబర్లు 233/22, 24, 25, 26, 27లో సుమారు 13 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఈ భూమిపై క్రమంగా ఆక్రమణలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపించారు. ముఖ్యంగా సర్వే నంబర్ 233/22లో దాదాపు 3000 గజాల భూమిని ఆక్రమించి ఫెన్సింగ్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే సర్వే నంబర్లు 233/24, 25, 26, 27లో ఉన్న భూములపై కొంతమంది ప్రైవేటు వ్యక్తులు కోర్టు ఉత్తర్వులను తమకు అనుకూలంగా చూపిస్తూ, అధికార పార్టీ నేతల మద్దతుతో జేసీబీలను వినియోగించి భూమిని చదును చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ భూముల విలువ సుమారు రూ.500 కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. భవిష్యత్తులో ఈ భూమిని మినీ స్టేడియం నిర్మాణానికి వినియోగించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఆధీనంలోనే భద్రపరచాలని స్థానికులు కోరుతున్నారు. ఈ మేరకు ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక బాచుపల్లి పరిధిలోని సర్వే నంబర్ 454లో



కూడా ప్రభుత్వ భూమిని ఒక ప్రైవేటు నిర్మాణ సంస్థ అక్రమంగా ఆక్రమించి రహదారి నిర్మాణం చేపట్టిందని ఆరోపించారు. ఆ భూమిని తక్షణమే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కోర్టు కేసుల్లో బలమైన కౌంటర్లు దాఖలు చేసి ప్రభుత్వ ఆస్తులను రక్షించాలని సూచించారు. అలాగే భూములకు ఫెన్సింగ్ వేసి భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, సుహాసిని శక్తి, కవితా రెడ్డి, హనుమయ్య, పాండు తదితరులు పాల్గొన్నారు.

# నడిగూడెం గ్రామాన్ని నియోజకవర్గం ప్రకటించాలి

నడిగూడెం ఏప్రిల్ 4 (విజన్ ఆంధ్ర) : కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా నడిగూడెం మండలాన్ని ప్రత్యేక నియోజకవర్గంగా ప్రకటించాలని విద్యార్థి నాయకుడు బెల్లంకొండ నవీన్ డిమాండ్ చేశాడు. ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ--- కేంద్ర ప్రభుత్వం తీసుకున్న డీలిమిటేషన్ విధానం శుభపరిణామం అని పేర్కొన్నారు. అదేవిధంగా, చారిత్రక ప్రాధాన్యత కలిగిన నడిగూడెం కోటకు సరైన గుర్తింపు లభించకపోవడం బాధాకరమని తెలిపారు. ఆనాటి నడిగూడెం రాజా నాయని వెంకట రంగారావు ఆస్థానంలో పనిచేసిన పింగళి వెంకయ్య భారత జాతీయ కాంగ్రెస్ సభలో నడిగూడెం కోట నుంచే జాతీయ జెండా రూపకల్పన చేసి సమర్పించిన విషయం గర్వకారణమని గుర్తుచేశారు. అనంతరం ఆ జెండాలో కొన్ని మార్పులు చేర్పులు చేసి మన జాతీయ జెండాగా రూపుదిద్దుకుంది. ఇంతటి గొప్ప చరిత్ర ఉన్న నడిగూడెం మండలానికి ఇప్పటివరకు తగిన ప్రాధాన్యత దక్కకపోవడం విచారకరమని యువకుడు అన్నారు. ఈ నేపథ్యంలో నడిగూడెం మండలాన్ని నియోజకవర్గంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ, మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు తన



డిమాండ్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. నడిగూడెం మండలాన్ని నియోజకవర్గంగా ప్రకటిస్తే, భారతదేశానికి జాతీయ జెండా అందించిన ఈ ప్రాంతానికి తగిన గుర్తింపు, ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పదవులను పొందిన నాయకులకు సన్మానం

అచ్చంపేట ఏప్రిల్ 4 (విజన్ ఆంధ్ర ) కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా అమ్రాబాద్ మండలానికి చెందిన హరి నారాయణ గౌడ్ ఎన్నికయ్యారు అదేవిధంగా అచ్చంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఖాదర్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఐఎన్టియుసి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సారథ్యంలో పార్టీ ప్రతిష్టల కోసం కృషిచేసిన నాయకులకు కార్యకర్తలకు పార్టీ పదవులను కట్టబెట్టడం చాలా సంతోషమని అన్నారు ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మండల అధ్యక్షుడు అధ్యక్షులు మౌలానా తాలూకా సహాయ కార్యదర్శి ఉస్మాన్ సెక్రెటరీ వెంకటేష్ లక్ష్మణ్ లక్ష్మయ్య సీనియర్ నాయకులు సుగుణ రావు యువ నాయకుడు శివ పాల్గొన్నారు



## తొర్రూరు మున్సిపాలిటి ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

### 5వ వార్డ్ లో పర్యటించిన చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్

తొర్రూరు ఏప్రిల్ 04 :తొర్రూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తూనం శ్రావణ్కుమార్, కౌన్సిలర్ చాపల బాపురెడ్డి, కమిషనర్వక్కల. శ్యాంసుందర్తో కలిసి శనివారం 5వ వార్డులోనిదుబ్బా తండా ప్రాంతంలో, పర్యటించారు. ప్రజలతోప్రత్యక్షంగామాట్లాడి, ముఖ్యంగా మంచి నీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుద్ధ్య పనులుపై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీటి సరఫరా నిరంతరంఉండేలా,పారిశుద్ధ్యపనులు పూర్తిస్థాయిలో నిర్వహించాలనేలా, వీధిదీపాలుఎప్పటికప్పుడు వెలిగేలాచర్యలుతీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌తో అన్నారు. అలాగేపట్టణంలోని అన్నివార్డుల్లోకూడా ఇదేవిధంగా సేవలుమెరుగుపరచాలని తెలిపారు. కార్యక్రమం లోవార్డు అధికారులు ఉమేష్, మీనేశ్వర్, ఇంచార్జీ ఎస్ఐ రవిందర్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





## మృతిరాలి కుటుంబానికి పదివేలు ఆర్థిక సాయం

**-వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ బిఆర్ఎస్ జూపల్లి భాస్కర్ రావు**

చారకొండ,ఏప్రిల్ 04(విజన్ ఆంధ్ర) మండలంలోని చంద్రాయినపల్లి గ్రామానికి చెందిన మాడుగుల ముత్తమ్మ శుక్రవారం రాత్రి గాంధీ అస్పత్రిలో అనారోగ్యంతో మరణించటం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జూపల్లి భాస్కర్ రావు వారి కుటుంబసభ్యులను ఫోన్లో పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా జూపల్లి భాస్కర్ రావు యువసేన అధ్యక్షుడు ఎండి సిరాజ్ ద్వారా,అప్పల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ,కొళ్ల శ్రీనయ్య,జమ్ముల సత్తయ్య,ఎర్ర గెల్వయ్య,ఎర్ర రామకృష్ణ,అప్పల బాలస్వామి,మాడుగుల రవికుమార్,ఎర్ర రఘువరన్,కందుకూరి మధు,మల్లేష్,జమ్ముల శ్రీను,అప్పల ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు

### కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ కమిటీ సభ్యుల

## మర్యాదపూర్వక భేటీ

**పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణంపై దృష్టి, ప్రజా సమస్యలపై సమిష్టి పోరాటానికి పిలుపు**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీకి నూతనంగా నియమితులైన సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నియామకాలు గౌరవనీయ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆమోదంతో, డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సెక్రటరీలుగా నియమితులైన మొహమ్మద్ జాకీర్, సంతోష్ ముదిరాజ్‌లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. సమావేశంలో పార్టీ బలోపేతం, కేడర్‌ను సమర్థంగా వినియోగించడం, ప్రజా సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పనిచేయాలని నాయకులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, జగన్ ముదిరాజ్, చిన్న రాజు ముదిరాజ్, సజ్జు ఖాన్, రామ్ చందర్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరిగూడెం గ్రామం అంత్యక్రియలకు సర్పంచ్‌కు రూ.5 వేల సహాయం

చౌటకూర్ ఏప్రిల్ 04( విజన్ ఆంధ్ర) :-చౌటకూర్ మండలం పరిధిలోని ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన బిర్ల మల్లమ్మ ఈరోజు మరణించిన సందర్భంగా అంత్యక్రియల నిమిత్తం వారి కుటుంబానికి గ్రామ సర్పంచ్ గొల్ల మల్లేశ్ సొంతగా గ్రామంలో ఎవరు మృతి చెందిన తన సొంత నిధులను ఆర్థిక సహాయం కింద అందజేసారు రూ.5,000 ఆర్థిక సహాయం మేకాకుండా కుటుంబానికి అండగా వుంటాను అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి,ఎన్ఎస్ యు ఐ మండల ఉపాధ్యక్షులు అభిలాష్, మండల సలహాదారు శివకుమార్, వార్డు మెంబర్ అయ్యవారి యాదయ్య తదితర గ్రామస్తులు పాల్గొన్నారు..

# ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం: సమతావెంకట్ రెడ్డి

చేవెళ్ల,ఏప్రిల్ 04 (విజన్ ఆంధ్ర): ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం, ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకటరెడ్డి పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చేవెళ్లలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. నిరంతరం ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యలను తొందరగా గుర్తించవచ్చని వివరించారు. వైద్య శిబిరంలో పలువురు వైద్యులు రోగులను పరిశీలించి అవసరమైన చికిత్స అందించారు.



వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై సేవలను పొందారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్, మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మతోన్మాదం కార్పొరేట్ శక్తుల నుండి దేశానికి విముక్తి కల్పించాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్**

పెద్దకొత్తపల్లి ఏప్రిల్ 4 : (విజన్ ఆంధ్ర)కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగా ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తూ మతోన్మాదం, కార్పొరేట్ శక్తులు భారతదేశాన్ని ఏలుతున్నాయని ఆ కబంధ హస్తాల నుండి భారతదేశానికి విముక్తి కల్పించాలని నాగర్ కర్నూల్ జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ ఎం డి ఫయాజ్ అన్నారు. పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామం సిపిఐ కార్యదర్శి సంఘం కృష్ణ అధ్యక్షతన ఇంటింటికి సిపిఐ గడపగడపకు సిపిఐ కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత దేశంలో ప్రజా సమస్యల పరిష్కరించడంలో సిపిఐ పార్టీ 100 సంవత్సరాల నుంచి పోరాడుతూనే ఉందన్నారు. సమ సమాజ స్థాపనకై రాజీలేని పోరాటాలు చేస్తూ కార్మిక రైతు మహిళా విద్యార్థి యువజన తదితర ప్రజాసంఘాల నిర్మించిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. దున్నే వాడికి భూమి కావాలి భూ సంస్కరణల కోసం ఈరోజుతో పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐ పార్టీ దే అన్నారు. విద్య ప్రవేటీకరణ,




ఉద్యోగ అవకాశాలను కల్పించకుండా ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహిస్తూ కాంట్రాక్టు విధానాన్ని అమలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని రాబోయే రోజుల్లో గద్దెదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ ప్రజానాట్యమండలి నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి, పెబ్బేటి విజయుడు, పెద్దకొత్తపల్లి మండల్ సిపిఐ సహాయ కార్యదర్శి ఎం లక్ష్మీనారాయణ గ్రామ కార్యదర్శి సంఘం కృష్ణ, సహాయ కార్యదర్శి ఆర్య శివ,సిపిఐ పార్టీ నాయకులు చింతలపల్లి కురుమయ్య, ప్రకాష్, హరికృష్ణ, రామకృష్ణ,శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి: ఈ ఈ శ్రీనివాస్.

నడిగూడెం, ఏప్రిల్4(విజన్ఆంధ్ర) : వేసవి కాలంలో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాస్ అన్నారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలో వేసవికాలంలో తాగునీటి ఎద్దడి రాకుండా చేపడుతున్న చేతి పంపుల మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచినీటి కొరకు ప్రజల ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో అవసరమైన చోట ప్రత్యేక పైప్లైన్లు ఏర్పాటు చేసి మంచినీటి సరఫరా చేసేందుకు ప్రత్యేక నిధుల కేటాయించాలని సర్పంచ్ దున్నా శ్రీనివాస్ ఈ ఈ దృష్టికి తీసుకెళ్లారు. ఈ



కార్యక్రమంలో ఏఈ ఇర్ఫాన్, పంచాయతీ కార్యదర్శి, యలక ఉమారాణి, మిషన్ భగీరథ సిబ్బంది వెంకన్న ,గ్రామపంచాయతీ సిబ్బంది నాగరాజు, సుభాని, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జీడిమెట్లలో పార్కుల అభివృద్ధికి ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం

**99 రోజుల కార్యాచరణలో భాగంగా శుభ్రత**

**-నిర్వహణపై దృష్టి, కమిషనర్ డా. జి. శ్రీజన ఐఏఎస్ ప్రత్యక్ష పరిశీలన, ప్రజలతో ముఖాముఖి చర్చలు**

జీడిమెట్ల, ఏప్రిల్ 4 (విజన్ ఆంధ్ర): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో 30వ రోజు సందర్భంగా జీడిమెట్ల సర్కిల్‌లో పార్కుల శుభ్రత, సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించారు. "ప్రత్యేక డ్రైవ్ క్లీనింగ్ పార్క్" కార్యక్రమంలో భాగంగా పరిధిలోని పార్కులను గుర్తించి వాటి శుభ్రపరచడం, నిర్వహణ చేపట్టే చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి. శ్రీజన, ఐఏఎస్ మీనాక్షి ఎస్టేట్ కాలనీ పార్క్‌ను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. పార్క్‌లోని పరిశుభ్రత, సదుపాయాలపై అధికారులకు మార్గనిర్దేశం చేస్తూ, ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. పార్కుల



నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల సర్కిల్-55 డిప్యూటీ కమిషనర్ డి. శంకర్ సింగ్, యూబీడీ మేనేజర్ మహేందర్, స్వచ్ఛంద వ్యర్థాల నిర్వహణ విభాగం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఖాసిఫ్ హుస్సైన్, అసిస్టెంట్ ఇంజనీర్ సాయి లికిత, జవాన్ జిలానీ పాషా తదితరులు పాల్గొన్నారు. పార్కులను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో ఈ ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తగిలి దుక్కిటేద్దు మృతి



చారకొండ,ఏప్రిల్ 04(విజన్ ఆంధ్ర)మండల కేంద్రంలోని మర్రిపల్లిలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ తగిలి ఎద్దు మృతి చెందడం జరిగింది.స్థానికుల కథనం ప్రకారం..మర్రిపల్లి గ్రామానికి చెందిన నక్క వెంకటయ్య కు చెందిన కాడెద్దు కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి ఎద్దు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే ప్రాణాలను వదిలింది.ఎద్దు మృతిని తెలుసుకున్న రైతు నక్క వెంకటయ్య .. సంఘటన స్థలానికి చేరుకుని బోరున విలపించాడు. మృతి చెందిన ఎద్దు విలువ రూ.80 వేల వరకు ఉంటుందని తెలిపాడు.ప్రభుత్వం అదుకోవాలని రైతు కోరాడు.సంఘటన స్థలానికి చేరుకొని పశు వైద్య సిబ్బంది శివరాం నాయక్,ఎలక్ట్రికల్ సిబ్బంది శ్రీశైలం,పరిశీంచారు

# ఒడ్డెలింగాపూర్‌లో హెచ్‌పీవీ టీకా ప్రారంభం

రాయికల్, ఏప్రిల్ 4 (విజన్ ఆంధ్ర): మండలంలోని ఒడ్డెలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భాశయ ముఖ క్యాన్సర్‌ను నిరోధించే హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ కస్తూరి సతీష్ కుమార్ సమక్షంలో సర్పంచ్ నాగుల మానస సాయిరాజ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 నుంచి 15 సంవత్సరాల లోపు బాలికలు తప్పనిసరిగా ఈ టీకాను తీసుకోవాలని సూచించారు. గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణలో ఈ టీకా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.మొదటి రోజు నలుగురు బాలికలకు టీకాలు వేశారు. రాయికల్ మండలంలోని అర్హత గల బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఇల్లేందుల శ్రీనివాస్, నర్సింగ్ ఆఫీసర్లు మౌనిక, సుమలత, ఫార్మసీ ఆఫీసర్ దీపిక,ల్యాబ్ టెక్నీషియన్



రాజమణి,ఏఎన్ఎం భాగ్యలక్ష్మి,పంచాయతీ కార్యదర్శి సాయి, ప్రజాప్రతినిధులు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిర్గాపూర్‌లో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో

# ఉచిత కంటీ పరీక్షల శిబిరం

## -- ప్రజల నుంచి మంచి స్పందన

సిర్గాపూర్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 04 : నారాయణఖేడ్ నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ళ సంజీవరెడ్డి ఆదేశాల మేరకు సిర్గాపూర్ మండలం మరియు సిర్గాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో పెద్దలకు యువకులకు మరియు వృద్ధులకు ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొనడం జరిగింది

ఈ శిబిరాన్ని ప్రముఖులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లొల్ల చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతు కంటి పరీక్షలను అందరు సద్వినియోగపరుచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రావు పాటిల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కళ్యాణ్ రావు పాటిల్, కడపల్ మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి,విట్టల్ రావు పాటిల్ మాజీ సర్పంచ్, దిగంబర్ పాటిల్ బెల్లాపూర్ సర్పంచ్ గారు,వార్డు సభ్యులు రాజా గౌడ్, నాందేవ్, లింగం, అబ్దుల్ హుస్సేన్, జమీల్, జైరాజ్,కిషోర్, కృష్ణ,మైతారి



నర్సింలు, , మచేందర్,తుకారాం పవర్, రామ్‌చందర్ (మాజీ ఎంపీటీసీ) అజీమ్, హుస్సేన్,అబ్రర్, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి కార్యక్రమం పోస్టర్ విడుదల

## - విజయవంతం చేయండి మహనీయుల జయంతి కార్యక్రమం

చౌటకూర్ ఏప్రిల్ 04( విజన్ ఆంధ్ర) :–చౌటకూర్ మండలం పరిధిలోని సింగూర్ చౌరస్తా వద్ద ఉమ్మడి పుల్కల్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, మెంబర్లు, బహుజన నాయకులతో కలిసి సభ నిర్వాహకులు పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో సభ నిర్వాహకులు అరిటిక్యాల శంకరయ్య, పొట్టిపల్లి మొగులయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె సంజీవయ్య, సంగారెడ్డి జిల్లా ఎస్సీ–ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య, బహుజన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎర్రరం దేవదాస్, సర్పంచ్‌లు రమేష్, యాదగిరి, భాస్కర్, ఉపసర్పంచ్ నత్తి సందీప్



కుమార్, ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు ఎర్రోళ్ల రమేష్, మ్యాదరి కరుణాకర్, గార్లపల్లి మల్లేశం అంబేద్కర్ సంఘాల నాయకులు ఉప్పరి దేవదాస్, అనిల్, శ్రీకాంత్, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సుజాత స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

చేవెళ్ల,ఏప్రిల్ 04 (విజన్ ఆంధ్ర): చేవెళ్ళ నియోజకవర్గం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని సుజాత ఇంటర్నేషనల్ స్కూల్ అధిక ఫీజులతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై భారంగా మారిందని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం కొత్త విద్యా సంవత్సరానికి ఫీజుల పెంపును వ్యతిరేకిస్తూ తల్లిదండ్రులు పాఠశాల ఎదుట నిరసన చేపట్టగా, ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కమిటీ మద్దతు తెలుపుతూ పాల్గొంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దాదాపు 33 శాతం వరకు చార్జీలు పెంచే యత్నం అన్యాయమని, ఇది ప్రభుత్వ మార్గదర్శకాలకు విరుద్ధమని పేర్కొన్నారు. విద్యార్థులపై అధిక ఆర్థిక భారాన్ని మోపడం తగదని హెచ్చరించారు. పాఠశాల యాజమాన్యం విధానంపై వెంటనే విచారణ జరిపించాలని మండల ఎంఈఓను కోరారు. అక్రమ వసూళ్లపై



చర్యలు తీసుకొని నోటీసులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సంస్థ ముందు నిరవధికంగా ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సుజాత స్కూల్ గుర్తింపును రద్దు చేయాలంటూ జిల్లా కలెక్టర్, డీఈఓలకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ నిరసనలో మండల కార్యదర్శి చరణ్ గౌడ్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పంట నష్టాలపై ప్రభుత్వం స్పందించాలి: మాజీ మంత్రి జీవన్ రెడ్డి

రాయికల్, ఏప్రిల్ 4 (విజన్ ఆంధ్ర): రాయికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి రాష్ట్రంలో రైతుల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా ముఖ్యంగా మొక్కజొన్న, మామిడి పంటలు చేతికి వచ్చే సమయంలోనే నేలపాలవడం చాలా దురదృష్టకరమని అన్నారు. గత సంవత్సరం గానీ, ప్రస్తుత సంవత్సరం గానీ పంట నష్టపరిహారం కల్పించే దిశగా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టమైన ఆదేశాలు వెలువడలేదని విమర్శించారు. పంటల బీమా పథకం అమలులో ఉంటే రైతులకు కొంత ఊరట లభించేదని, ప్రస్తుతం బీమా కంపెనీల ద్వారా కూడా ఎలాంటి పరిహారం అందడం లేదని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల్లో పంటల బీమా పథకం కీలక భాగమై ఉన్నప్పటికీ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకం అమలుపై స్పష్టత లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. పంటల బీమా లేకపోవడంతో పాటు ప్రభుత్వ పరిహారం కూడా లేకపోవడం రైతులను తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందని చెప్పారు.

రైతు భరోసా పథకం విషయంలో కూడా అన్యాయం జరుగుతోందని విమర్శించారు. ప్రస్తుతం ఒక ఎకరం వరకు మాత్రమే రూ.6,000



ఇవ్వడం వల్ల ఎక్కువ భూమి ఉన్న రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో మాదిరిగా ఎకరానికి రూ.6,000 చొప్పున ఎలాంటి పరిమితులు లేకుండా రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు.

మొక్కజొన్న పంటకు సంబంధించి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మద్దతు ధర రూ.2,400 ఉండగా, మార్కెట్‌లో రూ.1,800 మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళారుల దందా వల్ల రైతులు నష్టపోతున్నారని ఆరోపించారు.

రాయికల్ మార్కెట్‌లో మొక్కజొన్న భారీగా చేరుకున్నప్పటికీ ఇప్పటివరకు కొనుగోలు కేంద్రం ప్రారంభించకపోవడం విచారకరమన్నారు. ఇటీవల ఇబ్రహీంపట్నంలో ప్రారంభించిన కొనుగోలు కేంద్రంలో కూడా తూకం ప్రారంభం కాలేదని గుర్తు చేశారు. మల్లాపూర్ ప్రాంత రైతులు కూడా తమ పంటను రాయికల్‌కు తీసుకొస్తున్నారని తెలిపారు. రాయికల్, జగిత్యాల కేంద్రాలు మొక్కజొన్నకు ప్రధాన మార్కెట్లు అయినప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి కనీసం రూ.20,000 పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు బీమా పథకం విషయంలో కూడా మార్పులు చేయడంపై ఆయన స్పందించారు. గతంలో పట్టాదారు పాస్‌బుక్ ఉన్న ప్రతి రైతుకు వర్తించే రైతు బీమా ద్వారా సుమారు 60 లక్షల మంది రైతులు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న ఇందిరమ్మ కుటుంబ సమగ్ర బీమా పథకం మంచి పథకమే అయినప్పటికీ, అది కుటుంబ పెద్దకే పరిమితం అవుతుందని పేర్కొన్నారు. రైతు బీమా పథకాన్ని కొనసాగిస్తూ, అర్హత లేని వారికి సమగ్ర కుటుంబ బీమా అమలు చేయాలని సూచించారు. అలాగే, పంట పూర్తిస్థాయిలో చేతికి రావాలంటే ప్రతి సంవత్సరం మాదిరిగా ఏప్రిల్ 15 వరకు ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం అయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.

# అంగన్వాడీ సెంటర్ ల పరిశీలన

## బాలామృతం గుడ్లు పంపిణి



కౌటాల/కాగజ్ నగర్ మార్చ్ 04(విజన్ ఆంధ్ర): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని శివలింగంపూర్ గ్రామం లో కౌటాల సర్పంచ్ నక్క శంకర్ సందర్శించారు.అనంతరం అన్న ప్రాసన చేశారు అంగన్వాడీ టీచర్లతో కలిసి బాలామృతం గుడ్లు పంపిణి చేశారు వారు మాట్లాడుతు ప్రభుత్వం ఇస్తున్న వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అనిత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించిన గూడూరు సిఐ



ఏప్రిల్ 4 విజన్ ఆంధ్ర గూడూరు :ఈరోజు మద్రిమిట్ట గ్రామపంచాయతీ పరిధిలో గౌరవ సర్పంచ్ పూర్ణచందర్ ఉపసర్పంచ్ రవి గారు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి గూడూరు సిఐ మరియు ఎస్ఐ గార్లు విచ్చేయడం జరిగింది వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు అలాగే ఈ కార్యక్రమంలో సిఐ గారు మాట్లాడుతూ రోడ్డు భద్రతే ముఖ్యం ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి రోడ్డు భద్రత పాటించాలి అందరితో సహకరించాలి అన్నారు

# మా గ్రామ పంచాయతీకి డ్రైనేజీ సిసి రోడ్లను మంజూరు చేయాలి



**- ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేసిన కిష్టాపురం గ్రామస్తులు**

అలంపూర్ ఏప్రిల్ 4 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం కిష్టాపురం గ్రామపంచాయతీలో గ్రామస్తుల నుంచి సర్పంచ్ కుమ్మరి జయమ్మ నరేష్ కు డ్రైనేజ్ వ్యవస్థ చాలా ఇబ్బందికరంగా ఉంది అని గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో ఇవాళ ఆలంపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే విజయుడుని సర్పంచ్ భర్త నరేష్ కలిసి మా గ్రామ పంచాయతీకి డ్రైనేజీ సిసి రోడ్లను మంజూరు చేయవలసిందిగా ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి నర్సప్ప కుమ్మరి ఊరుకుందు కుమ్మరి సురేష్ గ్రామస్తులు మొదలైన వారు పాల్గొన్నారు

# పదో వార్డులో రోడ్డు అక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**దరఖాస్తు ఇచ్చి నెల రోజులైనా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు**

**- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నియోజకవర్గ అధ్యక్షులు రాగుల శ్రీనివాస్**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 4 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని పదో వార్డులో కొందరు 15 ఫీట్ల రోడ్డును అక్రమంచుకున్నారని రోడ్డుపై ఎవరు వెళ్లకుండా గడ్డివాము, ముళ్ళకంప పెట్టి కాలనీవాసులకు ఇబ్బంది పెడుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని పురపాలక సంఘ అధికారులను,పాలకవర్గాన్ని కోరారు.పురపాలక సంఘ కార్యాలయంలో దరఖాస్తు ఇచ్చిన సమాచార హక్కు చట్టం కింద రోడ్డు వివరాలు అడిగిన ఇవ్వడం లేదని,చర్యలు తీసుకోవడం లేదని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నియోజకవర్గ అధ్యక్షులు రాగుల శ్రీనివాస్ ఆరోపించారు.ఈ సందర్భంగా రాగుల శ్రీనివాస్ మాట్లాడుతూ పదో వార్డులో తన ఇంటి ముందు 15 ఫీట్ల రోడ్డును ఆక్రమించుకొని రోడ్డుపై అడ్డంగా అక్రమించుకొని గడ్డివాము, ముళ్ళ కంప కూడా వేశారని దీనిపై పురపాలక సంఘ కార్యాలయంలో దరఖాస్తు కూడా ఇచ్చినామని సమాచార హక్కు చట్టం కింద రోడ్డు వివరాలు అడిగి నేల రోజులు దాటినా అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు.ఇట్టి రోడ్డుకు సిసి రోడ్డు కూడా మంజూరు అయిందని,రోడ్డు నిర్మాణం చేపట్టడానికి వచ్చిన కాంట్రాక్టర్ ను కూడా బెదిరిస్తున్నారని రోడ్డు నిర్మాణం చేయనియడం లేదని రోడ్డు కూడా వేయడం లేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, పురపాలక పాలకవర్గం స్పందించి పదో వార్డులో గల రోడ్డును పరిశీలించి వెంటనే రోడ్డు ఆక్రమించుకున్న వారిపై, నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని మరియు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని పదో వార్డులో అభివృద్ధి పనులు కొనసాగించాలని రాగుల శ్రీనివాస్ అధికారులను, పాలకవర్గాన్ని కోరారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ కు స్థానిక మంత్రికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# ప్రజాస్వామ్య విలువలను దిగజారుస్తున్న ప్రభుత్వం!

**గజ్వేల్ క్యాంప్ కార్యాలయం పై దాడి అప్రజాస్వామికం..!**

**బిఆర్ఎస్ నాయకులు,గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 4 : ప్రజాస్వామ్య విలువలను కాపాడవలసిన ప్రభుత్వం అప్రజాస్వామికంగా దాడులు చేయడం సరికాదని బిఆర్ఎస్ నాయకులు గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ)రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు.ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు.ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ,ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని పూర్తిగా "గూండాల రాజ్యం"గా మార్చేశారని ఎద్దేవ చేశారు.ప్రధాన ప్రతిపక్ష నేత క్యాంపు కార్యాలయం పైనే దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నట్లా? లేనట్లా? అని ప్రశ్నించారు.ఒక మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యమ రథసారథిపై ఇలా వ్యవహరించడం దుర్మార్గం. దాడులకు పాల్పడుతున్న గుండాలను పోలీసులు ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ మీ కుట్రలకు దాడులకు బీఆర్ఎస్ ఏమాత్రం భయపడదని,గ్రామ సభల్లో ఇప్పటికే ప్రజలు మిమ్మల్ని తిట్టుకునే పరిస్థితిలో ఉన్నారని,ప్రజలు కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన అన్నారు.ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను ధీటుగా ఎదుర్కొంటామని,రానున్న రోజులలో ప్రజలే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# సొంత ఖర్చులతో 8వ వార్డులో వీధిలైట్లు: వైస్ చైర్మన్ మాల నర్సింహులు



అలంపూర్ ఏప్రిల్ 4 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలోని 8వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ మాల నరసింహులు పలుచోట్ల తన సొంత ఖర్చులతో వీధిలైట్లను వేయించడం జరిగింది. రెండవ తేదీన వార్డు సభ నిర్వహించారు, ఆ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు ప్రధాన సమస్యలైనటువంటి వీధిలైట్లు, డ్రైనేజీ, సిసి రోడ్డు పలు సమస్యలను మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ , వైస్ చైర్మన్ మాల నరసింహులు దృష్టికి తీసుకురావడంతో మున్సిపల్ చైర్మన్ ఆదేశానుసారం వైస్ చైర్మన్ తన సొంత ఖర్చులతో ప్రధాన కూడలలో పలుచోట్ల వీధిలైట్లు వేయించడం జరిగింది. అనంతరం వైస్ చైర్మన్ మాట్లాడుతూ , 8వ వార్డులోని సమస్యలు ఇంకా ఏవైనా మిగిలి ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కామేష్, గడిగ శేఖర్, నేష వెంకటేష్ ,మున్సిపాలిటీ సిబ్బంది లైన్మెన్ జయరాములు, కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కిక్‌బాక్సింగ్‌లో రాయికల్ విద్యార్థుల మెరుగైన ప్రతిభ



రాయికల్,ఏప్రిల్ 4 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లా స్థాయి కిక్‌బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 2026–27లో రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఏప్రిల్ 3న జగిత్యాల ధరూర్ క్యాంపులో నిర్వహించిన పోటీల్లో పాల్గొని పలు విభాగాల్లో మెడల్స్ సాధించారు. 12 సంవత్సరాల పాయింట్ ఫైట్ విభాగంలో కే. కైవల్య గోల్డ్ మెడల్, బి. రిత్విక్ సిల్వర్ మెడల్, ఆద్య సిల్వర్ మెడల్, శ్రీకృతి బ్రాంజ్ మెడల్ సాధించారు. 15 సంవత్సరాల విభాగంలో పీ. కృష్ణ గోల్డ్ మెడల్, జీ. మనోజ్ సిల్వర్ మెడల్, ఆర్. అక్షయ్ బ్రాంజ్ మెడల్ అందుకున్నారు.

ఈ విజేతలకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,కావేరి పిల్లల ఆసుపత్రి డాక్టర్ మోర సుమన్ కుమార్, రోటరీ క్లబ్ సభ్యుడు మంచాల కృష్ణ మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ జె. తిరుపతి రావు, ప్రిన్సిపల్ జె. వేణుగోపాల్ రావు, కరాటే మాస్టర్ సంతోష్, ఉపాధ్యాయులు అభినందించారు.

# 7358 బకాయిల చెల్లింపులు సంతోషకరం

## -పీఆర్సీ, ఐఆర్ సంగతేంటి?
## -ఎస్టీయు ఏపీ రాష్ట్రఅధ్యక్షుడు మల్లు రఘునాథరెడ్డి

బద్వేలు, ఏప్రిల్ 4 (విజన్ ఆంధ్ర) ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లుల చెల్లింపులకు 7358 కోట్లు విడుదల చేయడం సంతోషకరమని, మిగిలిన బకాయిల చెల్లింపులతో పాటు పీఆర్సీ మరియు ఐఆర్ సంగతి కూడా తేల్చాలని ఎస్టియుఏపి రాష్ట్ర అధ్యక్షులు మల్లు రఘునాథరెడ్డి కోరారు. శాశ్వత బిల్డింగు లేకుండా అద్దె భవనంలో నడుస్తున్న చెన్నంపల్లి ఆదర్శ పాఠశాల సందర్శన నిమిత్తం శనివారం బద్వేలుకు విచ్చేసిన సందర్భంగా రఘునాథరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆదర్శ పాఠశాలకు కనీసం శాశ్వత భవనం లేకుండా పాఠశాలను నడపడం సిగ్గుచేటని, విద్యార్థులు తల్లిదండ్రులకు భరోసా కల్పించలేక, చాలీచాలని అద్దె భవనంలో పాఠశాల క్లాసులను నిర్వహించి విద్యార్థులను మెప్పించలేక ఉపాధ్యాయులు ఎంతో వేదనకు గురవుతున్నారని, ఇప్పటికైనా పాఠశాలకు కేటాయించిన 50 సెంట్ల స్థలంలో సమగ్ర శిక్ష అధికారులు తయారుచేసిన ఎస్టిమేట్స్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని లేనిపక్షంలో ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. అలాగే చాలాకాలం నుండి పెండింగులో ఉన్న సుమారు 40 వేల కోట్ల బకాయిలను ఉ



ద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సి ఉండగా, ప్రస్తుతం ఐదో వంతు బకాయిలను మాత్రమే ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, కానీ మిగిలిన పదకొండవ పీఆర్సీ బకాయిలు, డిఏ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలు, అర్థవేతన నగదు చెల్లింపులు ఎప్పుడు చేస్తారో స్పష్టమైన రూట్ మ్యాప్ ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ ఇటీఓ పి రమణారెడ్డి, ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పివి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కే పాలకొండయ్య, జిల్లా ఆర్థిక కార్యదర్శి యు సుబ్రమణ్యం, సీనియర్ రాష్ట్ర నాయకులు కే సురేష్ బాబు, చింతమ రెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ ఎన్ వెంకటసుబ్బయ్య, రీజనల్ కన్వీనర్ ఎం సుబ్బరాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ రమేష్ రాజ, జి పద్మనాభరావు, చల్ల నరసింహారెడ్డి, వరప్రసాద్, జి చంద్రశేఖర్, సి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కాంగ్రెస్‌కు నూతన ఊపు
# - సెక్రెటరీగా యువ నేతకు బాధ్యతలు

## పార్టీ విశ్వాసానికి కృతజ్ఞతలు, గ్రామ స్థాయిలో బలోపేతమే లక్ష్యం

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4 (విజన్ ఆంధ్ర): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్సాహాన్ని నింపేలా యువ నేతను జిల్లా సెక్రెటరీగా నియమించడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ నియామకంతో జిల్లాలో పార్టీ కార్యకలాపాలకు మరింత వేగం వచ్చే అవకాశముందని నాయకులు, కార్యకర్తలు భావిస్తున్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నేత మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా సెక్రెటరీగా నియమించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ కి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునే దిశగా కృషి చేస్తానని, గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడం తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటానని తెలిపారు. జిల్లాలో యువతను ఆకర్షించే కార్యక్రమాలు చేపట్టి, కార్యకర్తలతో సమన్వయం పెంపొందిస్తూ పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తానని ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఈ నియామకంపై జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ, కొత్త నాయకత్వంలో పార్టీకి జిల్లాలో మరింత బలం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థులు గోరటి వెంకన్నను ఆదర్శంగా తీసుకోవాలి, సర్పంచి మల్లేశ్వరి

తెలకపల్లి, ఏప్రిల్ 4 ( విజన్ ఆంధ్ర)మండల పరిధిలోని గౌరారం యుపిఎస్ పాఠశాలలో శనివారం క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ, వాగ్గేయకారుడు గోరేటి వెంకన్న పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచి మల్లేశ్వరి మాట్లాడుతూ గ్రామానికి చెందిన గోరేటి వెంకన్న ఇక్కడి పాఠశాలలో చదువుకుని తర్వాత ఉన్నత స్థానానికి ఎదిగారని తెలిపారు విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో చదువులో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు, క్లాస్మేట్ క్లబ్ సభ్యుడు సురేష్ ,ఉపసర్పంచి. వార్డు మెంబర్లు,అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీనువాసులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు విడుదల

అచ్చంపేట ఏప్రిల్ 4 (విజన్ ఆంధ్ర) బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టులు సిబిఐ దర్యాప్తు ను నిరసిస్తూ బల్మూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు వీరిని పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు సొంత పుచ్చికతో పోలీసులు నాయకులు కార్యకర్తలను వదిలిపెట్టారుయ ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఉద్యమాల నుంచి పుట్టుకొచ్చిన పార్టీ ఇలాంటి అక్రమ అరెస్టులకు భయపడేది లేదని వారు తేల్చి చెప్పారు ప్రభుత్వం ఇచ్చిన హామీలను పక్కనపెట్టి ప్రతిపక్షాల గొంతు నొక్కి అణిచివేయాలని కక్ష సాధింపు చర్యలు చేపట్టడం సభావు కాదని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు శివశంకర్ గౌరవనీ రాములు రఫీ మహేష్ తదితరులు పాల్గొన్నారు




# మాజీ సర్పంచ్ శ్రీరాములుకు నివాళులర్పించిన రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



పెన్ పహాడ్, ఏప్రిల్ 04(విజన్ ఆంధ్ర ): మండలంలోని దోసపహాడ్ మాజీ సర్పంచ్ చింతల శ్రీరాములు పార్థీవదేహానికి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

శ్రీరాములు మరణం పార్టీకి తీరని లోటని పేర్కొంటూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగా రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల సురేష్ రావు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మెడిమేలపు దామోదర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు కొండేటి బిక్షం రెడ్డి, నారాయణ ప్రవీణ్ రెడ్డి, సూర్యాపేట మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, కొనతం రాజేష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సద్దల నాగేశ్వరరావు, విద్య సాగర్, శ్రీనివాస్ రెడ్డి, విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి నివారణకు ప్రత్యేక చర్యలు



ముధోల్ :ఏప్రిల్ 04:విజన్ ఆంధ్ర. వేసవి కాల దృశ్య తాగునీటి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వార్డ్ సభ్యురాలు ముత్యాలోల్ల ముత్తవ్వ –సతీష్, లక్ష్మి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని 10,12 వార్డులో బోరు మోటర్ కు మరమత్తులను చేయించారు. ఈ సందర్భంగా వార్డ్ సభ్యురాలు మాట్లాడుతూ... కాలనీలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మురికి కాలువలో పూడికలను తీయించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల ప్రజలకు కల్పనకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

# పాత కక్షలతో యువకుడి దారుణ హత్య

వెల్దండ ఏప్రిల్ 04 (విజన్ ఆంధ్ర) : వెల్దండ మండల కేంద్రానికి చెందిన రుద్రాక్షల మహేష్ (28) అనే యువకుడు దారుణ హత్యకు గురైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం, మహేష్ శుక్రవారం రాత్రి వ్యక్తిగత పనులు ముగించుకుని కారులో వెల్దండ నుంచి పొతెపల్లి రోడ్డులోని తన పొలం వైపు వెళ్తుండగా, కంకర క్రషర్ నుంచి వెల్దండ వైపు వస్తున్న టిప్పర్ వాహనం అతని కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మహేష్ తీవ్రంగా గాయపడ్డాడు. పాతకక్షల నేపథ్యంలో కొందరు వ్యక్తులు ఈ ఘటనను అవకాశంగా తీసుకుని గాయాలతో పడిపోయిన మహేష్‌ను బండరాళ్లతో కొట్టి హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. హత్య చేసేందుకు ముందుగానే టిప్పర్‌తో ఢీకొట్టించిన అవకాశాన్ని కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వెల్దండ సీఐ రఘువీర్ రెడ్డి, ఎస్సై కురుమూర్తి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అక్షర అమృత చలివేంద్రం ప్రారంభించిన పంచాయతీ కార్యదర్శి నవీన్



సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 4 విజన్ ఆంధ్ర: యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణంలో చౌడి గల్లి ఆధ్వర్యంలో కీ.శే బద్దం వెంకటేష్ గౌడ్ జ్ఞాపకార్థకంగా అక్షర అమృత చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి నవీన్ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎండ తీవ్రతకు వృద్ధులు ప్రజలు దాహానికి ఇబ్బంది పడకుండా ఇలా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా ఈ చలివేంద్రంలో దాహార్తిని తీర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అక్షర అమృత చలివేంద్రం చౌడి గల్లి సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పురంధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 04: రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. శేర్లింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ ని కలిసిన పురంధర్ రెడ్డి ని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు నాయినేని చంద్రకాంత్ రావు, సంజీవరెడ్డి, ఆర్ కార్తీక్ రావు, మల్లయ్య, కాశీనాథ్ యాదవ్, రాజేందర్ పటేల్ తదితరులు పురేందర్ రెడ్డి ని అభినందనలు తెలిపారు .

అనంతరం రామకృష్ణ వెల్ఫేర్ కమిటీ సభ్యులు పురందరెడ్డి మిత్రబృందము సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు, స్నేహితులు కమిటీ సభ్యులు సమక్షంలో అధ్యక్షుల వారికి గండ పెండారం చేతికి కడియం బహూకరించారు . ఈ కార్యక్రమం జి ప్రసాద్ వి తాండవ కృష్ణ సమక్షంలో గండపెండారం బహుకరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీధర్ , సూర్యనారాయణ, మూర్తి ,నాగేందర్ రెడ్డి , సీకే రెడ్డి ,అరవింద్ కుమార్, గ్రానైట్ సూర్యనారాయణ, టైగర్ పురుషోత్తం, కిషోర్, సునీల్ , లక్ష్మీనారాయణ, కె.వి. రావు , సతీష్ , నాని, రిత్విక్ , రోహిత్, జగదీష్ కుమార్, రవీందర్ నాయక్, అనసూయమ్మ , వేద పండితులు కిరణ్ పంతులు, పత్రిక సోదరులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# ఆదర్శ రాజకీయ నాయకుడు దాయం విక్రమ్ రెడ్డి

## వర్ధంతి సందర్భంగా విగ్రహావిష్కరణ, నివాళులు అర్పించిన నేతలు



తుంగతుర్తి, ఏప్రిల్ 4 (విజన్ ఆంధ్ర): సిద్ధాంతాల పట్ల అచంచల నిబద్ధతతో ప్రజలకు సేవ చేసిన నాయకుడు కామ్రేడ్ దాయం విక్రమ్ రెడ్డి అని ఎమ్మెల్యే మందుల సామెల్, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం పేర్కొన్నారు. మండలంలోని వెంపటి గ్రామానికి చెందిన తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దాయం విక్రమ్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, అభిమానులు పాల్గొని పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ, దాయం విక్రమ్ రెడ్డి దాదాపు మూడు దశాబ్దాల పాటు ప్రజల కోసం కృషి చేసిన నాయకుడని తెలిపారు. విప్లవోద్యమాల ప్రభావంతో యువకుడిగా పీడీఎస్‌యూలో చేరి రైతు–కూలీ సంఘాలను ఏర్పాటు చేసి సామాజిక న్యాయం కోసం పోరాడారని గుర్తుచేశారు. తన తండ్రి కామ్రేడ్ దాయం రాజిరెడ్డి స్ఫూర్తితో సీపీఐ పార్టీలో చేరి 1981లో వెంపటి గ్రామ సర్పంచ్‌గా గెలుపొందారని, అనంతరం 1988లో ఏకగ్రీవంగా ఎన్నికై గ్రామాభివృద్ధికి కృషి చేశారని చెప్పారు.

గ్రామంలో ఐక్యత, శాంతి, అభివృద్ధి లక్ష్యాలుగా తీసుకుని ప్రజా పాలన సాగించిన ఆయన, యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు 1982లో నవీన యువజన మండలిని స్థాపించి ఎన్నో క్రీడా పోటీలు నిర్వహించారని తెలిపారు. దీని ద్వారా అనేకమంది యువతకు అవకాశాలు కల్పించారని అన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన ప్రజానాయకుడిగా ఆయన సేవలను కొనియాడుతూ, ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని నాయకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండ ప్రకాశ్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మల్లు కపోతం రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, వివిధ పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో సిపిఐ ఇంటింటి ప్రచారం వేగం

## పోరాటాల చరిత్ర ప్రజల్లోకి భవిష్యత్ అభివృద్ధి అజెండాపై దృష్టి

జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 4: (విజన్ ఆంధ్ర); సిపిఐ పార్టీ పోరాటాల చరిత్రను ప్రజలకు చేరవేయడం, భవిష్యత్ అభివృద్ధి కార్యాచరణను వివరించడం లక్ష్యంగా 'ఇంటింటికి సిపిఐ' కార్యక్రమం జగద్గిరిగుట్టలో వేగవంతంగా కొనసాగుతోంది. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ప్రజలతో నేరుగా మమేకమవుతూ పార్టీ పోరాట గాథలను వివరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ, గతంలో సిపిఐ పోరాటాల ఫలితంగానే జగద్గిరిగుట్టలో పేద ప్రజలు నివాసం ఏర్పరుచుకుని జీవించగలిగారని గుర్తు చేశారు. ఆ ప్రాంతం అభివృద్ధి చెందడంలో పార్టీ పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రస్తుతం కొత్తగా నివాసం ఏర్పరచుకున్న వారికి ఈ చరిత్ర తెలియజేయడం అవసరమని తెలిపారు. బస్తీ దవాఖాన, ప్రభుత్వ మెడికల్ కాలేజీ సాధన, రహదారి విస్తరణ, శ్రీనివాస్ నగర్ కమ్యూనిటీ హాల్ రక్షణ, పరికి చెరువు పరిరక్షణ, లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూముల సంరక్షణ వంటి అంశాల్లో సిపిఐ పోరాటాలు విజయాలు సాధించాయని చెప్పారు. ఇక రాబోయే రోజుల్లో బస్ డిపో, ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలు, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, క్రీడా మైదానం వంటి ప్రజా అవసరాల కోసం ఉద్యమాలు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు నరసింహారెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్, యువజన నాయకులు వెంకటేష్, శాఖా కార్యదర్శులు సహదేవరెడ్డి, వీరస్వామి, కొండయ్య, కె. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

## సర్పంచ్ జల్లెల పద్మ కృష్ణయ్య యాదవ్ పరామర్శ

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 4 ఏప్రిల్ 2026: కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామానికి చెందిన మాడెం పర్వతాలు ఆకస్మిక మరణంతో గ్రామంలో విషాదం నెలకొంది. హైదరాబాద్‌లోని మ్యాక్స్ క్యూర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆయన మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ జల్లెల పద్మ కృష్ణయ్య యాదవ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా దీ=రా పార్టీ రాష్ట్ర నాయకుడు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లోకేష్, పర్వతాలు, మునియా, ఎముకంటి వెంకటయ్య, పరమేష్, శేఖర్, వెంకటయ్య, వావిళ్ల శీను, ఆదెపు అశోక్, ఉడుతల భీమయ్య, బైరాపురం తిరుపతయ్య, కృష్ణయ్య, నావనూలు, కోట్ల బాలకృష్ణ, వసంత సైదులు, వసంత మహేష్,



గుండయ్య యాదవ్ తదితర బీఆర్ఎస్ ముఖ్య నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రావులపల్లిలో బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహణ

తుంగతుర్తి ఏప్రిల్ 4 ( విజన్ ఆంధ్ర ) తుంగతుర్తి మండలం రావులపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి విద్యార్థులను పాఠశాలలో చేర్పించేందుకు అవగాహన కల్పించారు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తూ, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన బోధన అందిస్తున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. అందువల్ల గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చింతకుంట్ల మనోజ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్య, సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధికి విద్య ముఖ్యమని, పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు చేయించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు లక్ష్మీనారాయణను సన్మానించిన అవోపా రాష్ట్ర అధ్యక్షుడు శంకర్

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 04: ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా గెలుపొందిన అమరవాది లక్ష్మీనారాయణను శనివారం ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) రాష్ట్ర అధ్యక్షుడు మల్లిపెద్ది శంకర్ ,ఇతర కమిటీ సభ్యులు నేతలతో కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తన గెలుపు కోసం పని చేసిన అవోపా రాష్ట్ర అధ్యక్షుడు , ఇతర సభ్యులు ఇకముందు తాను చేయబోయే ఆర్యవైశ్యుల అభివృద్ధి లోను సహకరించాలన్నారు.

అనంతరం అవోపా శంకర్ మాట్లాడుతూ తెలంగాణ లో అవోపా ఆర్యవైశ్య మహాసభ అనుభంద సంస్థలా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోల శ్రీధర్, జోనల్ చైర్మన్ అగీర్ అశోక్ కుమార్, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు మనోహర్రావు, ప్రధాన కార్యదర్శి దుబ్బ అనిల్ కుమార్, ఫైనాన్స్ సెక్రటరీ శివకుమార్,



ఆర్గనైజేషన్ సెక్రెటరీ నాగేంద్రయ్య
రంగారెడ్డి జిల్లా అర్బన్ టు అధ్యక్షులు బొడ్డు శ్రీధర్, ఫైనాన్స్ సెక్రటరీ ఇడుకుల లింగయ్య, ఆర్కే పురం అధ్యక్షుడు గట్టు హరీష్, ఉపాధ్యక్షుడు దుర్గాప్రసాద్ , శంకర్, పుప్పాలగూడ యూనిట్ అధ్యక్షుడు దారం వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈస్టర్ పండుగ సందర్భంగా 'రన్ ఫర్ జీసస్' శాంతి ర్యాలీ ప్రారంభం

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 4 ఏప్రిల్ 2026: ఈస్టర్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులు నిర్వహించిన 'రన్ ఫర్ జీసస్' శాంతి ర్యాలీ కార్యక్రమాన్ని కల్వకుర్తి మున్సిపల్ చైర్పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యేసుక్రీస్తు బోధించిన క్షమ, సేవ, ప్రేమ మార్గాన్ని అనుసరిస్తూ అందరూ కలిసిమెలిసి జీవించాలని సూచించారు. ఎవరైనా అపకారం చేసినా క్షమించే గుణం మనలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న యువ నాయకులు....

## - సర్పంచ్ పూణెం వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ అచ్చా నవీన్..
## -కోటి 20 లక్షల సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం...
## -తాగునీటి సమస్యపై ఉక్కుపాదం వేసిన యువనాయకులు..
## -శరవేగంగా కొనసాగుతున్న మిషన్ భగీరథ పనులు
## - అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్న తోగ్గూడెం పంచాయతీ...

పినపాక, ఏప్రిల్04(విజెన్ ఆంధ్ర): పంచాయతీ అభివృద్ధిని కోరుకుంటూ యువత రాజకీయాల్లో రాణించాలనే ఆలోచనతో చదువుకున్న వారికి అవకాశం కలిపిస్తే పంచాయతీ అభివృద్ధి చెందుతుందని తోగ్గూడెం ప్రజలు పంచాయతీ పగ్గాలను సర్పంచ్ పూణెం వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ గా అచ్చ నవీన్ లను ప్రజా ప్రతినిధులుగా గెలిపించడం జరిగింది. గెలిచిన తర్వాత కద్దర్ బట్టలు వేసి గ్రామాభివృద్ధి తో పని లేకుండా చక్కర్లు కొట్టే వారిని చాలామందిని చూసుంటాం కానీ తోగ్గూడెం పంచాయతీలో ఈ యువ నాయకుల పనితీరు చూసి ఎవ్వరైనా సరే మెచ్చుకోవాల్సిందే. ప్రతిరోజు వీధి వీధి పర్యవేక్షణ ఎక్కడ వీధి దీపం లేకపోయినా తెలుసుకున్న వెంటనే పరిష్కార మార్గం. ముఖ్యంగా తోగ్గూడెం పంచాయతీలో గత రెండున్నర సంవత్సరాలుగా ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ లేక నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం విధితమే సర్పంచులు గా ఎన్నికైన తొలుత తోగ్గూడెం పంచాయతీలో నీటి సమస్య ఎక్కడ కూడా ఉండకూడదని దృఢ సంకల్పంతో శిధిలావస్థకు చేరుకున్న చేతి పంపులకు మరమ్మత్తులు చేసి 70 శాతం తాగునీటి సమస్యను అరికట్టారు. అంతేకాకుండా మిషన్ భగీరథ పైపులైను గత ప్రభుత్వంలో 80 శాతం పూర్తి చేసినప్పటికీ మిగిలిన వీధుల ప్రజలకు పైపులైను వేసి తాగునీటి సమస్యకు చరమగీతం పాడారని గ్రామస్తులు యువ నాయకుల పై ప్రశంసల జల్లు కురిపించారు.

– ఎమ్మెల్యే సహకారంతో తోగ్గూడెం గ్రామపంచాయతీకి పెద్దపీట....

రహదారులు అధ్వాన్నశీగా ఉన్నాయని పలుమార్లు గోపాలరావుపేట ,తోగ్గూడెం ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు పంచాయతీలో రోడ్లు అద్వాన్నశీగా ఉండడంతో వర్షాకాలంలో డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ఎక్కువగా ఈ గ్రామపంచాయతీ ప్రజలకు వస్తున్నాయని అంతర్గత రోడ్లను బాగు చేసి సిసి రోడ్లు వేస్తే కొంతమేర పారిశుధ్యాన్ని అరికట్ట వచ్చునని సీసీ రోడ్లు అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా గ్రామ అభివృద్ధికి పాల్పడాలని స్థానిక నాయకులు వినతి పత్రాలు పలుమార్లు అందించడంతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పందించి తోగ్గూడెం పంచాయతీకి కోటి 20 లక్షల నిధులు మంజూరు చేసి పంచాయతీలో సందు రోడ్డు కూడా ఖాళీగా ఉండకూడదనే ఉద్దేశంతో పినపాక మండలంలో తోగ్గూడెం పంచాయతీకి ప్రత్యేక స్థానాన్ని కల్పించారు. వారి యొక్క అండదండలతో సీనియర్ నాయకుల సలహాలతో యువ నాయకులు ప్రజాప్రతినిధులైన సర్పంచ్ పూనెం వెంకటేశ్వర్లు ఉపసర్పంచ్ అచ్చా నవీన్ సిసి రోడ్ల పనులు శరవేగంగా ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల జాబితాలోను పార్టీలకు కుల మతాలకు అతీతంగా పనిచేస్తూ నిరుపేదలకు ఇల్లు కట్టుకునే అవకాశాన్ని కల్పిస్తూ నిస్వార్థ సేవకులుగా ఈ ఇరువురు యువ నాయకులు మంచి పేరు తెచ్చుకుంటున్నారు. వీరి పని తీరుపై పంచాయతీలో ప్రజలు, విద్యావంతులు హర్షం వ్యక్తం చేస్తూ ఇలాగే గ్రామాల్లో ఏ సమస్య లేకుండా సస్యశ్యామలం చేయాలని ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

– సర్పంచ్ వెంకటేశ్వర్లు...

ప్రజలు నాపై నమ్మకం ఉంచి నన్ను సర్పంచ్ గా ఎన్నుకున్నారు. సర్పంచ్ అంటే కుర్చీకి పరిమితం కాకుండా ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యలను ప్రత్యేకంగా తెలుసుకొని పరిష్కార మార్గాన్ని చూపే వ్యక్తిత్వం గల వాడినని గతంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేసిన అనుభవంతో మూడు గ్రామాల ప్రజలతో మంచి అనుబంధ నాకు ఉంది గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న తన వద్దకు తీసుకురావాలని పార్టీలు ఏవైనా సరే పరిష్కారానికి 100శాతం పాటు పడతామని అన్నారు. అక్కడక్కడ ప్రజలు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. వారికి కూడా త్రాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు.

– ఉప సర్పంచ్ అచ్చా నవీన్....

అచ్చా నవీన్ అంటేనే ఒక బ్రాండ్ ఎదుట ఉన్నది ఎవరైనా సరే ప్రశ్నించే తత్వం గల వ్యక్తి ఉన్నత చదువులు చదివి పినపాక పాత్రికేయులుగా కొంతకాలం పనిచేసి యుద్ధనౌకగా పేరు సంపాదించి ధనసరి సూర్య శిష్యుడిగా కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించి నేడు తోగ్గూడెం పంచాయతీ ఉప సర్పంచ్ గా ఎన్నికై ప్రజా సేవ చేస్తూ తన జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేశారు అనడంలో అతిశయోక్తి లేదు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి పేదలకు సహా సహకారాలు అందించారు. ప్రతిరోజు గ్రామంలో పర్యవేక్షిస్తూ ప్రతి పనిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తే పేరు తనకే వస్తుందనే భావంతో దగ్గరుండి మరి మండుటెండనిసైతం లెక్కచేయకుండా సిసి రోడ్ల నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ ను వేపించి త్రాగునీటి సమస్య తీర్చడంలో కీలక పాత్ర పోషించారు. ప్రజా సమస్యను పరిష్కరించడం కోసం ఎంత దూరమైనా వెళ్తానని ప్రజల శ్రేయస్సు కోరుకునే వ్యక్తిని నేనని ఎలాంటి సమస్య ఉన్న తమ వద్దకు తీసుకురావాలని ఆయన విజన్ ఆంధ్ర పత్రికా ముఖంగా కోరారు.

– డొంకెన సాంబశివరావు...

కరుడు గట్టిన కాంగ్రెస్ వాది ఎమ్మెల్యేలు ఎంపీలు పార్టీలు చీటికిమాటికి మారుతూ రంగులు మార్చే ఈరోజుల్లో ఒక సాధారణ కార్యకర్త అయిన డొంకెన సాంబశివరావు కాంగ్రెస్ పార్టీకి తన జీవితాన్ని అంకితం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో తన మార్కు చూపించి తన అభ్యర్థులను గెలిపించి నూతన సర్పంచ్ ఉపసర్పంచులుగా యువ నాయకులకు అవకాశం కల్పించడంలో కీలక పాత్ర పోషించి అభివృద్ధికి పాటుపడుతున్నారు. ఆయన విజన్ ఆంధ్ర ప్రతినిధితో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారికి ఎవరికీ అన్యాయం జరగదని ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తుపెట్టుకుని సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగవని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు లేని వారికి, పూరి గుడిసెలు ఉన్నవారికి, రేకు ల ఇల్లు ఉన్నవారికి విడతల వారీగా పార్టీలకు అతీతంగా తోగ్గూడం పంచాయతీలో ఇల్లు ఇప్పిస్తామన్నారు ఈ పంచాయితీలో పూరి గుడిసె లేకుండా చేయడమే మా లక్ష్యం అని అన్నారు. ఏ సమస్య వచ్చినా సర్పంచ్ ఉప సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ సంధ్యా రాణి కి వినతి పత్రాన్ని అందజేయాలని అన్నారు.

– చిట్టిమల్ల సతీష్ చారి

స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి నమ్మిన బంటు అయినటువంటి సతీష్ మాట్లాడుతూ తోగ్గూడెం పంచాయతీలో ఇకముందు అభివృద్ధి చేయడానికి పని లేకుండా ఈ రెండున్నర సంవత్సరాల కాలం లో మా ఎమ్మెల్యే పాయం అండ దండలతో తోగ్గూడెం పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. కోరిన వెంటనే కాదనకుండా కోటి 20 లక్షల నిధులు మంజూరు చేసి మా పంచాయతీ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి రుణపడి ఉంటామని అన్నారు.